ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బయోడేటా



పేరు: బండారి లక్ష్మారెడ్డి
పుట్టిన తేదీ: 27 నవంబర్ 1967,
వయస్సు: 56 సంవత్సరాలు
అడ్రస్: బీ–2, సైనిక్‌పురి, కాప్రా మున్సిపాలిటీ, మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా.
కుటుంబ నేపథ్యం: వ్యవసాయ కుటుంబం.
అమ్మానాన్నలు: లక్ష్మమ్మ, జంగారెడ్డి

మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి బయోడేటా



పేరు: మర్రి రాజశేఖర్‌రెడ్డి
తల్లిదండ్రులు: లక్ష్మణ్‌రెడ్డి, అరుంధతిరెడ్డి
వయస్సు: 53
భార్య: మమతరెడ్డి
కుమారుడు: దీరెన్‌రెడ్డి.
కుమార్తె: అను శ్రేయారెడ్డి
నివాసం: బోయిన్‌పల్లి
జననం: 17.06.1970(హైదరాబాద్)
చదువు: డిగ్రీ(బీకాం)

- 2019లో అప్పటి టీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డిపై స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. అప్పటి నుంచి బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం మల్కాజిగిరి అసెంబ్లీ అభ్యర్థిగా బీఆర్‌ఎస్ తరపున పోటీచేసి సమీప కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుపై 49,811 వేల మెజార్టీతో మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపొందారు.

– అల్వాల్

మల్కాజిగిరిలో కొనసాగిన ఆనవాయితీ



రిటర్నింగ్ అధికారి నుంచి సర్టిఫికేట్ తీసుకుంటున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి



విజయ చిహ్నం చూపిస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో నాల్గవసారి ఆనవాయితీ కొనసాగింది. నియోజకవర్గాల పునఃర్విభజన తర్వాత 2009, 2014, 2018, 2023లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 2009లో తొలిసారి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల రాజేందర్ విజయం సాధించారు. 2014లో టీఆర్‌ఎస్ అభ్యర్థి కనకారెడ్డి, 2018లో టీఆర్‌ఎస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావు విజయం సాధించారు. ఆకుల రాజేందర్, కనకారెడ్డిలు మరోమారు పోటీ చేసే అవకాశం లభించలేదు. బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన మైనంపల్లి హన్మంతరావు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తొలిసారి పోటీ చేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి విజయం సాధించారు.

ఎంపీగా ఓడి.. ఎమ్మెల్యేగా గెలిచి..

మల్కాజిగిరిలో మరో ఆనవాయితీ కూడా ఈ ఎన్నికల్లో కనిపించింది. 2014లో మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసిన మైనంపల్లి హన్మంతరావు ఓడిపోయారు. అనంతరం 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2018లో మల్కాజిగిరి ఎంపీగా పోటీ చేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయి 2023లో ఎమ్మెల్యేగా గెలవడం గమనార్హం.

నాడు మామ చేతిలో.. నేడు అల్లుడి చేతిలో..

ఎంపీ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి చేతిలో ఓడిన మైనంపల్లి తాజాగా ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి చేతిలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం గమనార్హం.

మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్

మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీ స్థానాన్ని బీఆర్‌ఎస్ కైవసం చేసుకొని హ్యాట్రిక్ సాధించింది. టీఆర్‌ఎస్ నుంచి పోటీ చేసిన కనకారెడ్డి 2014లో, మైనంపల్లి హన్మంతరావు 2018లో, బీఆర్‌ఎస్‌గా మారిన తర్వాత 2023లో పోటీ చేసిన మర్రి రాజశేఖర్‌రెడ్డి విజయం సాధించి మల్కాజిగిరిలో హ్యాట్రిక్ కొట్టింది.

మల్కాజిగిరిలో మర్రి ఘన విజయం

మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికలో భాగంగా ఆదివారం వెలువడిన ఫలితాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావుపై స్పష్టమైన మెజార్టీ సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో రాజశేఖర్‌రెడ్డికి 1,25,049 రాగా, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన మైనంపల్లికి 75,519 ఓట్లు వచ్చాయి. దీంతో 49,530 ఓట్ల మెజార్టీతో విజయాన్ని సొంతం చేసుకున్నారు. బీజేపీ అభ్యర్థి రాంచందర్‌రావుకు 55,427 ఓట్లు పోలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీచినా మల్కాజిగిరిలో గులాబీ జెండా రెపరెపలాడటం విశేషం. బీఆర్‌ఎస్ టికెట్టు వచ్చినప్పటికీ మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడు రోహిత్‌కు మెదక్ టికెట్టు ఆశించి భంగపడటంతో పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ టికెట్టు పొంది పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన రాంచందర్‌రావు మూడవ స్థానానికే పరిమితం అయ్యారు. మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ ప్రచారంలో ముమ్మరంగా దూసుకుపోవడం, ప్రతి వర్గాన్ని కలిసి ఓట్లను అభ్యర్థించడం, ఉద్యమకారులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకుల కృషితో మర్రి రాజశేఖర్‌రెడ్డికి కలిసివచ్చింది.

పోస్టల్ బ్యాలెట్ వివరాలు:
మొత్తం పోలైన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు: **1,386**
బీఆర్‌ఎస్: **366**
కాంగ్రెస్: **647** బీజేపీ: **337**

గొప్ప విజయం



మల్కాజిగిరి: మల్కాజిగిరి అసెంబ్లీ స్థానంలో ఎమ్మెల్యేగా గెలుపొందడం గొప్ప విజయం. మల్కాజిగిరిలో అభివృద్ధి పనులు చేసి ప్రజల రుణం తీర్చుకుంటా. నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ఎన్నికల్లో తన విజయానికి దోహదపడేందుకు పాటు పడిన అందరి అభిమానాన్ని ఎప్పటికీ మర్చిపోను.

– మర్రి రాజశేఖర్‌రెడ్డి ఎమ్మెల్యే

డబ్బే గెలిచింది..



ప్రజల తీర్పును గౌరవిస్తాను. మల్కాజిగిరి అసెంబ్లీ స్థానంలో డబ్బే గెలిచింది. పార్టీ అభివృద్ధికి పనిచేస్తా. నాకు సహకరించిన నాయకులు, ప్రజలకు ధన్యవాదాలు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారు. ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా పని చేయించే చేపించే సత్తా నాకు ఉంది. ప్రజలకు అందుబాటులో ఉంటా.

– మైనంపల్లి హన్మంతరావు

పేరు మార్చుకున్నా.. ఓడిపోయిన వజ్రేష్ యాదవ్



బోడుప్పల్: బోడుప్పల్ నివాసి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ పేరు మార్చుకున్నా మరోసారి ఓటమి తప్పలేదు. జంగయ్యయాదవ్‌గా ఉన్న తన పేరును ఇటీవల వజ్రేష్‌యాదవ్‌గా మార్చుకున్నారు. ఈ ఎన్నికల్లో వజ్రేష్‌యాదవ్‌పై మల్లారెడ్డి 32,582 ఓట్లతో భారీ విజయం సాధించారు. ఓటమిలో వజ్రేష్‌యాదవ్ హ్యాట్రిక్ సాధించారు. 2009లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజారాజ్యం తరపున వజ్రేష్‌యాదవ్, కాంగ్రెస్ తరపున కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీడీపీ తరపున నక్క ప్రభాకర్‌గౌడ్ పోటీ చేశారు. వజ్రేష్‌యాదవ్‌కు 20.33 శాతం ఓట్లు వచ్చాయి. 2014లో టీడీపీ తరపున తోటకూర వజ్రేష్‌యాదవ్, టీఆర్‌ఎస్ తరపున మలిపెద్ది సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ తరపున కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పోటీ చేశారు. వజ్రేష్‌యాదవ్‌కు 26.09 శాతం ఓట్లు వచ్చాయి. మూడుసార్లు మూడు పార్టీల నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము
దేవాదాయ ధర్మాదాయ శాఖ
ఆనంద్‌బాగ్ X రోడ్డు, మల్కాజ్‌గిరి (గ్రా॥ & మం॥), మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా.

బహిరంగ వేలం ప్రకటన
ఇందుమూలంగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానము ఆనంద్ బాగ్ X రోడ్స్ నందు తేది: 08-12-2023 శుక్రవారం రోజున ఉ॥ 11గం॥లకు దేవస్థాన ఆవరణలో కొబ్బరికాయలు అమ్ముకొనుటకు వేలం నిర్వహించబడును. కాలపరిమితి తేది: 11-12-2023 నుండి 10-12-2024 వరకు. కొబ్బరికాయల వేలంపాట ధరావత్తు రూ॥ 20,000(ఇరవై వేలు) డి.డి. ద్వారా లేక నగదు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవలెను. మిగిలిన వివరముల కొరకు దేవస్థాన కార్యాలయంలో సంప్రదించగలరు. సెల్: 9885763336

సం/- కార్యనిర్వహణ అధికారి

తాగునీరు నేలపాలు

బోడుప్పల్: వీరారెడ్డినగర్ చౌరస్తా వద్ద వాటర్ ట్యాంక్ వద్ద పైపులైన్ పగిలి విలువైన తాగునీరు నేలపాలైంది. గంటకుపైగా లీకేజీ అవ్వడంతో కిలో మీటర వరకు రోడ్డుపై నీరు ప్రవహించింది. దీంతో రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతరం సిబ్బంది వచ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

ఉప్పల్ నియోజకవర్గంలో ఫలించిన సెంటిమెంట్

రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గ అసెంబ్లీకి మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో ప్రధానంగా ఒక సెంటిమెంట్ కొనసాగుతూ వస్తోంది. ఇందులో భాగంగా 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు పోటీపడగా అందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండారి రాజిరెడ్డి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ 2014లో ఉప్పల్ నియోజకవర్గంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు. అదేవిధంగా 2014లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ పోటీపడగా ఓడిపోయిన బీఆర్‌ఎస్ అభ్యర్థి భేతి సుభాష్‌రెడ్డి 2018 ఎన్నికల్లో విజయం సాధించారు. 2023లో(ప్రస్తుతం) జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ నియోజకవర్గంలో సెంటిమెంట్ పని చేసింది. 2014లో ఉప్పల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన బండారు లక్ష్మారెడ్డి సెంట్‌మెంట్ అనుగుణంగా ఈ ఎన్నికల్లో గెలుపొందారు.

బీఆర్‌ఎస్ నేతల విజయోత్సవ ర్యాలీ



బోడుప్పల్: మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో బీఆర్‌ఎస్ శాఖ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



రామంతాపూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ప్రధాన రహదారిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద టీపీసీసీ అధికార ప్రతినిధి దర్శనం వినోద్ కుమార్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్‌ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. యువజన కాంగ్రెస్ నేతలు మధుగౌడ్, చింటు, అశోక్, బెన్నీ, సచిన్, మోహన్‌రెడ్డి, రాజిరెడ్డి, కేబుల్ అశోక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



ప్రొ.కోదండరామ్‌ను కలిసిన ఉద్యమకారుల ఫోరం నేతలు

అల్వాల్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన శుభసందర్భంగా పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, ఉద్యమకారుల అభిమాన నాయకుడు ప్రొ.కోదండరాంను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పి.సురేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జంగా సుదర్శన్, పరీదుల శ్రీనివాస్, కో ఆర్డినేటర్ మోకాటి రాంబాబు, ఇతర నాయకులు రాంబాబు, లాలయ్య, సురేందర్‌రెడ్డి, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో గులాబీ జెండా



ఉప్పల్: ఉప్పల్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఘన విజయం సాధించారు. భారీ మెజార్టీతో ఉప్పల్‌లో గులాబీ జెండాను మరోసారి ఎగురవేశారు. ఆదివారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో రౌండ్ రౌండ్‌కు బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి స్పష్టమైన ఆధిక్యత చాటుతూ దూసుకెళ్లారు. ప్రధాన పార్టీల కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు దాదాపు 21 రౌండ్లలో ఏ ఒక్క రౌండ్‌లో కూడా ఆధిక్యత ప్రదర్శించలేదు. మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు రౌండ్ రౌండ్‌కు భారీ మెజార్టీని లక్ష్మారెడ్డి తన ఖాతాలో వేసుకున్నాడు. మొదటి రౌండ్‌లో 2,814 ఓట్ల ఆధిక్యతతో ప్రారంభమైన లక్ష్మారెడ్డి విజయ పరంపర ప్రతి రౌండ్‌లోనూ దాదాపు 3 వేలకుపైగా ఆధిక్యతతో ముందంజలో ఉంటూ చివరి వరకు అదే ఒరవడిని సాధించారు. పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 49,030 ఓట్ల ఆధిక్యతతో కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డిపై విజయకేతనం ఎగురవేశారు. ఇక బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ ప్రభాకర్ కూడా బీఆర్‌ఎస్ అభ్యర్థిని ఏ రౌండ్‌లో కూడా నిలువరించలేకపోయాడు. కేవలం 47,332 ఓట్లను సాధించుకున్నారు.

ఓటింగ్ ఫలితాలు ఇలా..

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి 21 రౌండ్లలో పోస్టల్ బ్యాలెట్‌తో కలిసి వచ్చిన ఓట్లు 1,32,927 అంటే 48.33 శాతం ఓట్లు లభించాయి.

- ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందుముల పరమేశ్వర్ రెడ్డికి 21 రౌండ్లలో వచ్చిన ఓట్లు పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 83,897 అంటే 30.51 శాతం ఓట్లు లభించాయి.
- ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్‌కు వచ్చిన ఓట్లు పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి 47,332 అంటే 17.21 శాతం ఓట్లు లభించాయి.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇలా..
బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి: **494**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డి: **893**
బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్: **356**

- నోటాకు వచ్చిన ఓట్లు 2,519, కాగా అలయన్స్ డెమాక్రటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థి మన్నె లక్ష్మారెడ్డికి 1,839 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి సుంకర నరేష్‌కు 1,512 ఓట్లు వచ్చాయి. మొత్తం అందరికీ కలిపి పోలైన ఓట్లు: 2,73,226.

బీఎల్‌ఆర్‌కు అభినందనలు

కాప్రా: ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఘన విజయం సాధించడంతో కాప్రా, ఏఎస్‌రావునగర్‌లో ఆ పార్టీ నేతలతో సంబరాల్లో మునిగి తేలారు. అసెంబ్లీ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి 1,32,433 ఓట్లు సాధించి సమీప అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి(కాంగ్రెస్)పై 49,429 ఓట్ల మెజార్టీతో బీఎల్‌ఆర్ ఘన విజయం సాధించారు. మందముల పరమేశ్వర్‌రెడ్డి 83,004 ఓట్లు సాధించి బీఎల్‌ఆర్ చేతిలో ఓటమి పాలయ్యారు. బీఆర్‌ఎస్ ఘన విజయంతో కాప్రా సర్కిల్‌లో పార్టీ నేతల సంబరాలు అంబరాన్నంటాయి. ప్రధాన చౌరస్తాలు, పలు కాలనీల్లో బాణాసంచాలు కాలుస్తూ గులాబీమయం చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



బీఎల్‌ఆర్‌కు అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి



బీఎల్‌ఆర్‌కు అభినందనలు తెలుపుతున్న సీనియర్ నేత జౌండ్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు



బీఆర్‌ఎస్ నేతల సంబురాలు



మల్లాపూర్‌లో సంబురాలు చేసుకుంటున్న మహిళలు



బండారి లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

కార్తీకమాస వనభోజనం



అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ పరిధిలో సాయిసూర్య ఎన్‌క్లేవ్ ఫేస్–2, మురళీకృష్ణ కాలనీలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వాసవి మాతకు పూజలు చేసి, తులసి కళ్యాణం నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ కమిటీ అధ్యక్షుడు సిరిపురం ఆనంద్‌బాబు, వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆలయ కమిటీ సభ్యులు శంకర్‌రావు, సుబ్బారావు, ఉప్పల రాంబాబు, జగ్గయ్య, అమర శ్రీనివాస్, బచ్చు చంద్రశేఖర్, పొద్దుటూరి నాగేశ్వరరావు, శివరాత్రి శ్రీనివాస్, గోలి వేణుగోపాల్‌తోపాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో సంబరాలు

గౌతంనగర్: మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపొందడంతో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సాయినగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా సంబరాలు జరుపుకున్నారు.



సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
- Kapra, Next to D-Mart Last Few 2 & 3 BHK Flats for RESALE ! Gated Community, Club House, Swimming Pool, No GST. Call: 7702226063 [H-788018]

PLOT FOR SALE
- 605 గ॥ల ఫార్మ్ ల్యాండ్ 4 లక్షలు, ఫ్రీ రిజి॥ Dec31 మా॥ శ్రీగంధం, మలబార్, మొక్కలతో 12సం॥లలో కోటిపైగా ఆదాయం. నారాయణఖేడ్, సంగారెడ్డి ఫోన్: 9849768476 [HA-193294]

Services

BUSINESS SERVICE



BUSINESS OFFER
- మీ బంగారం మణప్పురం ముత్తూట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును.స్పాట్ క్యాష్. Ph : 9948912768 [H-193293]

PERSONAL CARE



CHANGE OF NAME
- నేను అకాడి వెంకప్ప భీమప్ప S/o. భీమప్ప V అకాడి R/o. యాదవ్, బెల్గాం, కర్ణాటక రాష్ట్రం, "అకాడి వెంకప్ప భీమప్ప" మరియు "వెంకప్ప వి అకాడి" అనే రెండు పేర్లు రికార్డు ప్రయోజనాల కోసం ఒకే వ్యక్తి అని పేర్కొంది. [HA-07236]
- I, Haritha Savalam W/o. Raja Savalam R/o. Flat No.207, Daffodil Block-B, RDB Coconut Gorve Apartments, High Tension Road, Mayuri Nagar, Miyapur, Changed my name to HARITHA GANTA for All purpose [H-788016]
- I, Sabavath Aruna Bai D/o. Thirupal Naik R/o. Flat No.101, Subbha Lakshmi Enclave, Padma Nagar, Phase-1, Hyderabad, Telangana -500054 India have Changed my name to Kadiyam Aruna. [WB-30622]

OLD AGE HOME
- వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd సంప్ర: 9949520296, 7981467036. [H-788103]

Wanted
- గరుడవేగ గ్రోసరి & డ్రై ఫ్రూట్స్ షాపులో సుచిత్ర నందు పనిచేయడానికి వర్కర్స్, డెలివరీ బాయ్స్ & లేడీ కంప్యూటర్ ఆపరేటర్ అర్జెంట్‌గా కావలెను. సంప్ర: 9963100439, 9908360630 [HA-1570]
- అమీర్‌పేట్, బేగంపేట్‌లో సెక్యూరిటీ గార్డ్స్ 12 గం॥ డ్యూటీ. జీ: 13 వేలు & సెక్యూరిటీ సూపర్ వైజర్స్ 12 గం॥డ్యూటీ, జీ: 15 వేలు. సంప్ర: 7032086797, 9949830907 [H-788019]
- సిట్టింగ్ జాబ్స్: రిసెప్షనిస్ట్, టెలికాలర్లు DTP టైపింగ్, యాంకర్లు హెల్పర్స్, డ్రైవర్లు, కలెక్షన్ బాయ్స్, సూ॥వైజర్, మేనేజర్లు, జీ: 15-20K, ఫ్రీ హాస్టల్ @ Ph: 9505261777 Sec-bad. [H-788161]
- స్టార్ హోటల్స్, MNC కం॥లో సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ సె॥గార్డ్స్, సూ॥వైజర్స్, డెలివరీబాయ్స్, ప్యాకింగ్ బాయ్స్/గర్ల్స్ కా॥ఫ్రీ రూం+మీల్స్ జీ॥ 15,000/- to 26,000/- ఫోన్ : 8978090704/ 8466882075 [H-793436]
- వంట మనిషి కావలెను ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు, జీతం: 15వేలు–30వేలు, నిజాంపేట్ రోడ్డు, JNTU దగ్గర ఫోన్ : 8500003437, 9502937699 [HA-30639]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 18K ఫోన్ : 9640258899/ 9640468899 [H-793659]
- ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి ఫ్రీ/పు కా॥. జీ: 16,000-25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్: 9390343765 [H-788104]
- Wanted Office Executive (M/F), AutoCAD Operator for a Company at Addagutta. Exp. 2yrs Storekeeper at Patancheruvu. Ph: 7799180678 kotagiripraveenkumar5@gmail.com [HA-691]
- Wanted Male and Female Non Teaching Staff in a reputed, Educational Organisation. Qualification Any inter / Degree, age limit :21 to 45years. working Location: Dilshuknagar, Hyderabad. Contact : 9246747481, 9100069434 [G-4864]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376 9912220571
9912225470 9505507657